# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 257 శుక్రవారం | 19 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5





8 లో..

## ఓటింగ్ శాతం పెరగాలి

అందుకు ప్రత్యేక చర్యలు

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య






# మోడీ.. కేడీ ఒక్కటయ్యారు

- తెలంగాణ పౌరుషాన్ని ఢిల్లీ పెద్దలకు తాకట్టు పెట్టిన కేసీఆర్
- ఇద్దరు కలిసి తీరని అన్యాయం చేశారు
- వారిని లోక్ సభ ఎన్నికల్లో బొంద పెట్టాలి
- మానుకోట కాంగ్రెస్‌కు కంచుకోట
- బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం
- జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఢిల్లీలో ఉండే మోడీ.. ఫాం హౌజ్‌లో ఉండే కేడీ ఇద్దరు తోడు దొంగలే. వారిద్దరి మద్య చీకటి ఒప్పందం ఉంది. వారిద్దరూ ఒక్కటై తెలంగాణకు తీరని అన్యాయం చేశారు. వారిని ఈ ఎన్నికల్లో బొంద పెట్టాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అధ్యక్షతన కాంగ్రెస్ జన జాతర సభను మహబూబ్‌బాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ గార్డెన్స్ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రేవంత్ రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై నిప్పులు చెరిగారు. పదవులకోసం వెంపర్లాడకుండా ఇక్కడి బిడ్డల ఆత్మ బలిదానాలకు చలించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి అండగా ఉందామా.. పార్లమెంటు సాక్షిగా తెలంగాణను అవమానించిన మోడీకి ఓటు వేద్దామా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటును ప్రశ్నించిన మీరు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారంటూ నిలదీశారు. మానుకోట కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్నారు. బలరాం నాయక్‌ను గెలిపించి సోనియమ్మకు బహుమతిగా ఇద్దామన్నారు.

– వరంగల్ వాయిస్, డోర్నకల్





8లో

## కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

వరంగల్ లోక్ సభకు మూడు, మహబూబాబాద్‌లో ఐదు

## దళిత దొర కడియం

పార్టీకి ద్రోహం చేసిన వారిని ప్రజాక్షేత్రంలో ఎండగడుతాం

మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్



8లో..



8లో

## నిజాయితీపరులకు ఓటు వేద్దాం

ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం..

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

అదాలత్ జంక్షన్‌లో మానవహారం

ఆలోచింప చేసిన కళాకారుల పాటలు

# మోడీ.. కేడీ ఒక్కటయ్యారు



- తెలంగాణ పౌరుషాన్ని ఢిల్లీ పెద్దలకు తాకట్టు పెట్టిన కేసీఆర్
- ఇద్దరు కలిసి తీరని అన్యాయం చేశారు
- వారిని లోక్ సభ ఎన్నికల్లో బొంద పెట్టాలి
- మానుకోట కాంగ్రెస్‌కు కంచుకోట
- బలరాం నాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం
- జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** 'మానుకొటపై కాంగ్రెస్ జెండా ఎగురబోతోంది.. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే గెలవాలంటే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి.. జూన్ 4న జరుగనున్న ఓట్ల లెక్కంపులో కాంగ్రెస్ బంపర్ మోజారిటీ సాధించి జూన్ 9న ఢిల్లీ కోటపై రాహుల్ గాంధీ త్రివర్ణ పతాకం ఎగురవేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అధ్యక్షతన కాంగ్రెస్ జన జాతర సభను జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ గార్డెన్స్ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రేవంత్ రెడ్డి బీజేపీ, బీఆర్ ఎస్ పదేళ్ల పాలనపై నిప్పులు చెరిగారు. పదేళ్లు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వారు తెలంగాణకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. తెలంగాణకు రావాల్సిన నిధులు ఇవ్వకుండా అడ్డుకున్నది మీరు కాదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణను దివాళా తీయించారు. ఇక్కడ ఓట్లు అడిగే హక్కు బీజేపీ, బీఆర్ ఎస్ కు లేదన్నారు. కేసీఆర్ దోపిడీకి కేంద్రం మద్దతుగా నిలిచిందని మండి ప్డారు. బీజేపీ, బీఆర్ ఎస్ ల మధ్య ఉన్న చీకటి ఒప్పందంతోనే పార్లమెంటులో మోడీకి అండగా బీఆర్ ఎస్ నిలిచింది వాస్తవం కాదా అన్నారు.

## తెలంగాణకు అన్యాయం..

ఎందరో యువకుల ఆత్మ బలిదానంతో ఏర్పడిన తెలంగాణలో 10 సంవత్సరాలపాటు కేసీఆర్ విధ్వంసం సృష్టించారని ఆరోపించారు. వారి అక్రమాలకు కేంద్రం అండగా నిలిచిందన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏమైందని ప్రశ్నించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పడితే ఇక్కడ నివాసముండే ఎంతో మందికి ఉద్యోగాలు లభిస్తాయన్న సంకల్పంతో సోనియా గాంధీ ఫ్యాక్టరీని మంజూరు చేస్తే పదేళ్లు పట్టించుకోకుండా ఉన్నది మోడీ కాదా అని ప్రశ్నించారు. దేశంలో కోచ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం లేదంటూ అబద్దపు మాటలు చెప్పి ఇక్కడ ఏర్పాటు చేయాల్సిన కోచ్ ఫ్యాక్టరీని మోడీ లాథూర్ కు తరలించుకుపోయారని మండిపడ్డారు. గిరిజన యూనివర్సిటీ ఇస్తే పది సంవత్సరాలు ప్రారంభించకుండా చోధ్యం చూస్తున్నారన్నారు. ఎంతో మంది గిరిజనులు, ఆదివాసులు నివాసముండే మానుకోటలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తే ఇక్కడి బిడ్డలు విద్యాధికులుగా మారుతారని భావించి సోనియా గాంధీ గిరిజన యూనివర్సిటీని మంజూరు చేస్తే కేంద్రం మొద్దు నిద్ర వీడకుండా వ్యవహరిస్తోందన్నారు. ప్రజలనుంచి తిరుగు బాటు వస్తుందన్న ఉద్దేశంతోనే ఇటీవల గిరిజన యూనివర్సిటీని వెలుగులోకి తెచ్చారన్నారు.

## మేడారం జాతరకు మూడు కోట్లు..

కోయ,గోండ్,ఆదివాసీ,లంబాడ,చెంచుల బిడ్డలు పీజీలు చేసి ఐఏఎస్, ఐపీఎస్ లు కావాలనే కోరికతో గిరిజన యూనివర్సిటీని సోనియాగాంధీ కల్పిస్తే పది సంవత్సరాలుగా ప్రారంభోత్సవం చేయకుండా మురుగున పెట్టారన్నారు. తెలంగాణకు రావలసిన నిధులు అభివృద్ధి పనులకు అడ్డు చెప్పి ఇవాళ పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి సిగ్గుండాలని మండిపడ్డారు. కుంభమేళకు వేల కోట్లు ఖర్చుపెట్టిన మోడీ మేడారం జాతరకు కేవలం మూడు కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మేడారం జాతరకు నేతకు నేటికీ జాతీయ హెూదా ఇవ్వని భాజాప ప్రభుత్వం ఈ ప్రాంతంలో సీగ్గు లేక ఓట్లడుగుతెన్నారన్నారు. గత పది సంవత్సరాలుగా మానుకోట ప్రాంతంలో ఎమ్మెల్యేలు ఎంపీలు జడ్పిటిసిలు సర్పంచులు అధికారంలో ఉండి పాలించిన నేటికీ బయ్యారం బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ములుగులో గిరిజన యూనివర్సిటీ కాజీపేటలో రైల్వే ఫ్యాక్టరీ రాలేదన్నారు. సీతారామ కాలువ పాల పనులు వదిలేసి ఈ ప్రాంతంలో సాగునీరుకి అందించలేకపోయారన్నారు. కాలేశ్వరం కూలగొట్టి పాలమూరు రంగారెడ్డి పొడవు పెట్టి తెలంగాణను దివారాదేశారన్నారు. గ్రహించిన ప్రజలు టిఆర్ఎస్ ను ఓడించారన్నారు. మోడీ కేసీఆర్ ఇద్దరు తోడుదొంగలై తెలంగాణ ప్రజల హక్కుల కాలరాశి తెలంగాణను ద్రోహం చేశారన్నారు. ఇప్పటికే కేసీఆర్ ఓడించిన ప్రజలు మోడీని ఓడించేందుకు సిద్ధం కావాలన్నారు. కెసిఆర్ ఇచ్చిన కమిషన్లకు కక్కుర్తి పడి మోడీ తెలంగాణ సర్వనాశనం చేశారని మండ్డిపడ్డారు.

## 60 ఏళ్ల పోరాటం..

60 ఏళ్ల పోరాటం వందలాది ప్రజల ప్రాణ త్యాగాలు,ఆత్మబలిదానాలు జరుగుతుంటే తల్లడిల్లిపోయన సోనియా గాంధీ ప్రత్యక రాష్ట్రం తెలంగాణ ప్రకటించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గత 10 సంవత్సరాల క్రితం తెలంగాణ ప్రజలకు తమ ప్రాణాలు ఫనంగా పెట్టి అత్మబలిదానాలు చేస్తుంటే బలరాం నాయక్, సురేష్, పొన్నం ప్రభాకర్, మధుయాష్కి లాంటి ఎంపీలు కలిసి సోనియాగాంధీ వద్దకు వెళ్లి పాదాభివందనాలు చేసి తెలంగాణ ప్రాంత బిడ్డలు చనిపోతున్నారని తెలంగాణ తల్లుల కడుపుకోతను అర్థం చేసుకొని తెలంగాణను ప్రకటించాలని కోరితే కుటుంబ సభ్యులను కోల్పోతే దుఃఖం తెలిసిన దేవతగా తెలంగాణను సోనియాగాంధీ ప్రకటించిందన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాందీ బిడ్డ రాహుల్ గాంధీ ప్రధాని చేయాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందన్నారు. ఈ ప్రాంతం నుండి 14 మంది ఎంపీలను గెలిపించి కాంగ్రెస్ పార్టీతో పాటు సోనియామ్మకు బహుమతిగా ఇవ్వాలన్నారు.

## ఇండియా కూటమిని గెలిపించాలి..

పార్లమెంటు ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు పలు పార్టీలతో నరేంద్ర మోడీని బీజేపీని ఓడించడానికి అన్ని శక్తులను కూడగట్టుకొని ఇండియా కూటమిని జూన్ 9 నాడు ఢిల్లీ ఎర్రకోటపై కాంగ్రెస్ జెండాను ఎగరవేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు కృషి చేస్తామన్నారు. తెలంగాణలో మోడీ కేసీఆర్ ఒక్కటై పరస్పరంగా సహకరించుకుంటున్నారన్నారు. కెసిఆర్ తన బిడ్డ బెయిల్ కోసం తెలంగాణను మోడీ వద్ద తాకట్టు పెట్టి ఇందులో భాగంగా మహబూబ్నగర్, చేవెళ్ల, మల్కాజ్గిరి, బోనగిరి, జహీరాబాద్ ఎంపీ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ బిజెపికి ఓటేస్టుల చీకటి ఒప్పందం చేసుకున్నారన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో తెలుగు మాట్లాడే 42 మంది ఎంపీలు ఉండగా కేవలం ఒక్కరికే మంత్రి పదవి ఇచ్చారన్నారు.

## దిగిపో..దిగిపో అంటున్నారు..

కోందరూ గాడిదలు అప్పుడే దిగిపో..దిగిపో అంటున్నారు.. అయ్య పేరు, తాత పేరు చెప్పుకొని ఇతరుల కాళ్ళు పట్టుకొని అధికారంలోకి రాలేదు.. తెలంగాణ బిడ్డలు మీలాంటోల్లను తొక్కుకుంట మాకు అధికారం ఇచ్చారన్నారు. భద్రాచలం రాముని సాక్షిగా చెపుతున్న.. సోనియా మాటగా, రాహుల్ మాటగా చెపుతున్న ఆగస్టు-15వ తేదీలోగా రెండులక్షల రుణమాఫీ చేస్తామని కరతర ద్వనుల మధ్య ప్రకటించారు.

## ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ..

ప్రతి యుగంలో ఇద్దరు రాక్షసులు పుడతారు.. రావణుడు కుంభాకర్ణుడు లాగా మోడీ కేసీఆర్ ఇద్దరు యుగము యుగము యుగపు రాక్షసులుగా వర్ణించారు. మతాల మధ్య సామరస్యం కోసం 4000 కిలోమీటర్లు కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాకా భారత్జోయాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ కావాలనా లేదా గంటకో డ్రెస్ మార్చే విదేశీ ప్రయాణం చేస్తున్న మోడీ కావాలో ప్రజలు ఆలోచించుసుకోవాలన్నారు.ఈసారి బలరాం నాయక్ ను మూడు లక్షల మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. మానుకోట ఇంచార్జ్ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు ధనసరి సీతక్క,తుమ్మల నాగేశ్వరరావు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రభుత్వ, విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, రేవంత్ రెడ్డి రాజకీయ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి,నెహ్రూ నాయక్, నూకల నరేష్ రెడ్డి, బెలయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.











## పోరిక బలరాం నాయక్ ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ జిల్లా కేంద్రంలో కుటుంబ సమేతంగా రాముల వారిని దర్శించుకున్నారు. నామినేషన్ పత్రాలతో దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, నామినేషన్ దాఖలు చేయడం కోసం మహబూబాబాద్ కలెక్టరేట్ కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యుడు డాక్టర్ భూక్య మురళి నాయక్ , పినపాక శాసనసభ్యుడు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## నేను తప్పక ఓటేస్తాను.. సెల్ఫీ ప్రచారం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వచ్చే నెల 13న జరగనున్న లోకసభ ఎలక్షన్లలో ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, ఓటు హక్కు కాదు మన బాధ్యత కూడా అని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. వరంగల్ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన "నేను తప్పక ఓటేస్తాను" అన్న నినాదంతో ఉన్న సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీ దిగిన తర్వాత మాట్లాడుతూ అర్బన్ ప్రాంతంలో ఓటు శాతం పెంచడానికి తను, ఇతర స్వచ్ఛంద సంస్థలతో కలసి నిర్వహిస్తున్న 30 రోజుల కార్యక్రమంలోభాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ.ప్రజలంతాఈ సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీ తీసుకొని ఓటు విలువ తెలిపేలా సోషల్ మీడియా ద్వారా తమ వంతు ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సరైన పరిశోధన అంశంతోనే జిజ్ఞాస



**వరంగల్ వాయిస్, కేయూ :** "సరైన పరిశోధన అంశం ఎంపికతోనే పరిశోధన పై జిజ్ఞాస పెరుగుతుంది" అని కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ ఆచార్యులు, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మి అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాలలో పరిశోధనలపై అవగాహనలో భాగంగా పరిశోధకులకు, బోధనా సిబ్బందికి నిర్వహిస్తున్న కార్యశాల రెండవ రోజున ఆచార్య వరలక్ష్మి ప్రస్తుత డిజిటల్ యుగంలో పరిశోధన అంశం ఎంపిక ఏవిధంగా ఉంటుంది, దత్తాంశ సేకరణలో డిజిటల్ సాధనాల వినియోగం, ముల్యాంకనం చేయటంలో ప్రస్తుతం ఉన్న సాంప్రదాయ, నవీన పద్ధతులు, ఫలితాలను రాబట్టటంలో అంతకు ముందు డేటా సేకరణలో ఉన్న అడ్డంకులు, సేకరణ పద్ధతులు, వాటిలోని వివిధ దశలు, పాఠ్య ప్రణాళిక, పరిశోధన అంతరాలు గుర్తించడం, పరిశోధన విశ్లేషణలో వాడుతున్న మేట్రిక్స్, తద్వారా పరిశోధనను అన్వయించటం గురించి పవర్ పాయింట్ ద్వారా వివరించడంతో పాటు సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్, విభాగ అధిపతి ఆచార్య పి. అమరవేణి మాట్లాడుతూ విషయ నిపుణల బోధనా అనంతరం పాల్గొన్న వారిచే ప్రయోగ పూర్వకంగా వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ నెల 20, 21, 22, 23లలో కూడా పరిశోధనలో అతి ముఖ్యమైన అంశాలపై సీనియర్ ఆచార్యులతో బోధన ఉంటుందని తెలియజేశారు.

# వర్గ సామాజిక జమిలి పోరాట యోధుడు కామ్రేడ్ గౌస్

## గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారత సమాజంలో దోపిడీ అసమానతలు పోవాలంటే సామాజిక వర్గ పోరాటాలను జమిలిగా చేపట్టాలని, అందుకు కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని, కడవరకు తనవంతు కృషి సాగించిన గొప్ప బహుజన కమ్యూనిస్టు నాయకుడు అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ అని ఆయన ఆశయాలను పుణికి పుచ్చుకొని ముందుకు సాగాలని ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ లు పిలుపునిచ్చారు. ఎంసీపీఐ(యు) జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అమరత్వం పొందిన కామ్రేడ్ మహమ్మద్ గౌస్ తృతీయ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వరంగల్ లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో గోనె కుమారస్వామి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ మనిషి పుట్టడం చనిపోవడం సహజమే అయినప్పటికీ కష్టజీవుల కోసం సమ సమాజ స్థాపన కోసం నీతిగా, నిజాయితీగా నమ్ముకున్న సిద్ధాంత బాటలో పయనించడం కొంతమందికే సాధ్యమన్నారు. అలాంటి గొప్ప ఆదర్శ జీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ అని, అసెంబ్లీ టైగర్ అమరజీవి మద్దికాయల ఓంకార్ అడుగుజాడల్లో మార్క్సిజాన్ని అవగాహన చేసుకుని భారత దేశంలో సమాజ మార్పు జరగాలంటే అడ్డుగా ఉన్న కులాల అంతరాలను దోపిడిని అంతమొందించేందుకు వర్గ దృక్పథాన్ని సామాజిక అణిచివేతలను అర్థం చేసుకొని ముందుకు సాగాలన్నారు. అప్పుడే జనతా ప్రజాస్వామ్య విప్లవం జయప్రదం అవుతుందని బలంగా విశ్వసించిన వ్యక్తి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ అని కొనియాడారు. ఆయన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా తట్టుకొని నమ్ముకున్న పార్టీ కార్యకర్తలు నిర్మాణం ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఆదర్శ జీవి కామ్రేడ్ గౌస్ అని, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) ఏర్పడడంలో క్రియాశీలక పాత్ర పోషించి కొంతమంది బీఎల్ఎఫ్ ను వదిలిన దానిని ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషిచేసిన నాయకుడు కామ్రేడ్ గౌస్ అని అన్నారు. అలాంటి వ్యక్తి ఆదర్శాలను ఆశయాలను పట్టుదలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని, ఆ దిశలో కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యుడు కుసుంబ బాబూరావు, జిల్లా నాయకులు కందికొండ కుమారస్వామి, ఎండీ ఇస్మాయిల్, ఐతం నాగేష్, జన్ను రమేష్, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, రాయినేని ఐలయ్య, జటబోయిన నర్సయ్య, ఉడత గణేష్, జూనూరి ఇందు, భిక్షపతి, మల్లయ్య, ఎండీ కాజా రవి, లతీఫ్, రాజు, రాజన్న, జ్యోతి, ప్రేమలత, సుధీర్ లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరిగా జరుగుతుందని ములుగు డీసీసీబీ ఛైర్మెన్ విజయమ్మ అన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ పీడీగా పని చేసిన సంఘ చేరాలు ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక అధ్యక్షతన ఏర్పాటు చేయగా డీసీసీబీ చైర్మన్ హాజరై మాట్లాడారు. గత 38 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ జీవితాన్ని సంతోషంగా పూర్తి చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉద్యోగ విరమణ పొందడం అనేది అదృష్టంగా భావించాలన్నారు. జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో పేరును సాధించి ఎందరో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా కృషి చేసిన చీరాల సేవలు అభినందనీయమని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన వృత్తిని కొనసాగించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం కూడా సంఘ చేరాలుకే సాధ్యమైందన్నారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు శాలువాలతో పుష్ప గుచ్ఛాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, మాజీ ఎంఈఓ ఐలయ్య, పీఈటీలు బలరాంరెడ్డి, సారయ్య, మల్లయ్య, శరత్, శ్రీధర్, లక్ష్మీనారాయణ, వేణు, ఉపాధ్యాయులు బాబురావు, సాలేంద్రం వేణు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అప్పాల సుధాకర్‌కు జీవన సాఫల్యత పురస్కారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక సాయిబాబ కళ్యాణ మండపంలో జరిగిన శ్రీ భువనేశ్వరి మాత చారిటబుల్ ట్రస్టు ఉగాది పురస్కారాల కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ అప్పాల సుధాకర్ కు జీవన సాఫల్యత పురస్కారం వారి సేవను గుర్తించి అందజేశారు. డీఎంహెచ్ఓ హనుమకొండ డాక్టర్ సాంబశివరావుకు టీఎన్జీఓ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ కు, యోగా గురు రమేష్ కు ప్రముఖ న్యాయవాది సునీత, టీల్యాబ్ మేనేజర్ కుమారి కౌముది, వైద్య ఆరోగ్యశాఖ నుంచి వేముల అశోక్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకన్నలకు ఈ ఉగాది పురస్కారాలను అందజేశారు. తదనంతరం వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలకు ఈ పురస్కారాలు వరించాయి. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మోత్కూరి రాము, ప్రధాన కార్యదర్శి పద్మజ, ట్రస్టు సభ్యులు, స్థానిక కార్పొరేటర్ రావుల కోమల కిషన్, సాయిబాబ దేవస్థాన ట్రస్ట్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, అప్పాల రవీందర్, భూపాల్ రెడ్డి, సారంగచారి, చిలువేరు రమేష్, అంబటి నర్సయ్య, జంగిలి సుధాకర్, రాజు, తాడూరి సుధాకర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ :** వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా కడియం కావ్య గెలవడం ఖాయమని వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల నియోజకవర్గం నడికూడ మండల కేంద్రంతో పాటు గొల్లపల్లెకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన 30 మంది నాయకులు నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హనుమకొండ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఎప్పుడో ఖాయం అయిందని, భారీ మెజార్టీ లక్ష్యంగా ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు నడికూడ మండల ముదిరాజ్ సొసైటీ చైర్మన్ తాళ్ల శ్యామ్ రాజ్ ఈ కార్యక్రమంలో నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుడ్ల మలహర్రావు, నడి కూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ల నవీన్, నడికూడ మండల మహిళా అధ్యక్షురాలు భోగం కమల, మండల యూత్ అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏర్ల చిన్ని, నడికూడ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం, ఓబీసీ జిల్లా హనుమకొండ కన్వీనర్ బొమ్మ చంద్రమౌళి, నడికూడ మండల సీనియర్ నాయకులు నారగాని కుమారస్వామి, వాక్య రాయన్న, యువ నాయకుడు రావుల సురేష్, నడికూడ గ్రామ సమన్వయ కమిటీ సభ్యురాలు నీరటి రజిత, నడికూడ గ్రామ ప్రధాన కార్యదర్శి జీల శ్రీనివాస్, నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయిన రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు ఖాయం

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి




**వరంగల్ వాయిస్, పరకాల :** వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారపెల్లి సుధీర్ కుమార్ గెలుపు ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ నాయకులు పార్టీ మారినా0 క్యాడర్ మాత్రం మారలేదన్నారు. మలిదశ ఉద్యమంలోనే తెలంగాణ సత్తా చాటిన జిల్లా ఉమ్మడి వరంగల్ ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేలు పార్టీ మారినా కానీ, మలి ఎన్నికల్లో సత్తా చాటుకుంటూ వచ్చిన జిల్లా వరంగల్ అని అన్నారు. ఉద్యమాలకు ఊపిరి ..తెలంగాణ సాధనకు నాంది పలికిన వరంగల్ లో నాయకులు మారినంత మాత్రాన కార్యకర్తలు అధైర్యపడరని అన్నారు. మళ్లీ మన ప్రభుత్వం వస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. పదేండ్లు అధికారం.. పదవులను అనుభవించి ఇప్పుడు పార్టీ మారి ఓట్లడగటానికి మీ ముందుకు వస్తున్నవారికి వరంగల్ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి దళిత బిడ్డ, ఉద్యమకారుడైన డా.మారేపల్లి సుధీర్ కుమార్ ను దీవించి పార్లమెంట్ కు పంపుదామన్నారు. తెలంగాణ హక్కుల కోసం పార్లమెంట్ లో సుధీర్ కుమార్ గళమెత్తుతారని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ లో గులాబీ జెండా మరోకసారి ఎగురవేయడానికి ప్రతోక్క కార్యకర్త సైనికుడు లెక్క పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థి డా.మరేపల్లి సుధీర్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, తాటికొండ రాజయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితులు పాల్గొన్నారు.

# ఉపాధి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

## బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు జరుపుటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఫలితంగా ఉపాధి కూలీలు పడుతున్న బాధలు వర్ణనాతీతమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. మండుటెండలలో కూలీలు పనిచేస్తూ వడదెబ్బలకు ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకునే నాధుడే లేడన్నారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో బూరుగు వెంకటమ్మ అనే గిరిజన మహిళ కూలీ పని చేస్తున్న క్రమంలో వడదెబ్బకు గురై మరణించడం అత్యంత బాధాకరమన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది కూలీలు ఎండలకు తట్టుకోలేక వడదెబ్బలకు గురై, పనులకు వెళ్తూ ప్రయాణాల్లో జరుగుతున్న ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోతున్న పాలకులు స్పందించడం లేదంటే కూలీల ప్రాణాలకు విలువ లేదా అని ఆయన ప్రశ్నించారు. ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలలో నీడ కోసం టెంట్లు , మంచినీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్టు మొదలైన ప్రాథమిక సౌకర్యాలు కల్పించాల్సి ఉండగా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఉపాధి పని చోట్ల కనీస సదుపాయాలు కల్పించాలని, మరణించిన కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్ గ్రేసియో చెల్లించాలని, గ్రామాలతో పాటు పట్టణాలలో కూడా ఉపాధి పనులు కల్పించాలన్నారు .

# ముద్దేపాక నరేందర్‌కు డాక్టరేట్



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్సు విభాగ పరిశోధకుడు ముద్దేపాక నరేందర్ కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహ చారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ముద్దేపాక నరేందర్ 'పొలిటికల్ ఎంపవర్ మెంట్ అఫ్ దళిత విమెన్ ఇన్ పంచాయతీ రాజ్ ఇన్ స్టిట్యూషన్స్ : ఎ స్టడీ ఇన్ నల్గొండ డిస్ట్రిక్ట్' అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య సీహెచ్ దినేష్ కుమార్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. యదాద్రి భువనగిరి జిల్లా, ఆలేర్ మండలం, సాయి గూడెం గ్రామానికి చెందిన డాక్టర్ ముద్దేపాక నరేందర్ ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీలు, ముఖ్య కార్యకర్తల సమావేశం కట్ర్యాల శక్తి కేంద్రం పరిధిలోని మూడు బూత్ లకు సంబంధించిన కమిటీలు, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం శక్తి కేంద్రం ఇంచార్జ్ చెంగల సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు ఇల్లందుల సుదర్శన్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో అరూరి రమేష్ గెలుపు కోసం బూత్ స్థాయిలో కార్యకర్తలు ఏ విధంగా పనిచేయాలనే విషయాలపై పార్టీ సూచనలు ఇస్తూ స్థానిక నాయకుల నుంచి స్థానిక కార్యకర్తల నుంచి వారి సలహాలు, సూచనలు స్వీకరించారు. స్థానిక బూతు స్థాయిలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని నరేంద్ర మోడీకి దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పేరు ప్రఖ్యాతలు, అరూరి రమేష్ గెలుపుకు ఉపయోగపడతాయన్నారు. వరంగల్ పార్లమెంటు నుంచి మోడీకి కానుకగా అరూరి రమేష్ ను పార్లమెంటుకు పంపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాయపురపు కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వర్ రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జడ సతీష్, సోషల్ మీడియా జిల్లా కో-కన్వీనర్ కుందూరు మహేందర్ రెడ్డి, గుడ్ల సుభాష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి కుందూరు మల్లారెడ్డి బూత్ అధ్యక్షులు ఏలపాటి తిరుపతిరెడ్డి, బండారి ప్రశాంత్, చిర్రా రాకేష్, బూత్ కమిటీ సభ్యులు నాంపల్లి కుమార్, ఇటికాల ప్రశాంత్, పింగిలి నరేందర్ రెడ్డి, ఎలపాటి రాజిరెడ్డి, కంజర్ల కనకయ్య, బూత్ కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా భావం అలవర్చుకోవాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్:** ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని ప్రత్యేకాధికారి వీరభద్రం అన్నారు. మండలంలోని చిల్కోడు గ్రామంలో స్వర్గీయ రమణబోయిన వెంకన్న ప్రమీల దంపతుల జ్ఞాపకార్ధంగా ఆయన కుమారుడు రమణబోయిన ముదిరాజ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకు వచ్చి ప్రజల దాహార్తి తీర్చాలని కోరారు. ఎండాకాలం రోడ్డున వెళ్లే వారందరికీ మంచినీరు అందించాలన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాయల వెంకటేశ్వర్లు, కాడెం బాబు, మిట్టకొల్ల నాగేష్, కాడెం బాబు, రాఘవులు, రాము, సురేష్, నగేష్, దేశిని ఉపేందర్, నాగన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

**వరంగల్ వాయిస్, కాజీపేట:** వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఆదేశానుసారం కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై శుక్రవారం చార్జీషీట్స్ వేయగా పట్టుబడిన (14) మైనర్ బాలురను గౌరవ జువైనల్ మేజిస్ట్రేట్ వద్ద హాజరు పర్చగా అట్టి మైనర్ బాలురను 1 రోజు బాలల పరిశీలన గృహనికి పంపారు. ఇకపై లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన మైనర్లకు, మేజర్లకు ఇలాగే ఛార్జిషీట్ కేసులు పెట్టబడునని కాజిపేట ట్రాఫిక్ సీఐ పి.నాగబాబు తెలియజేశారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో గుడుంబా స్థావరాలపై శుక్రవారం వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జాటోత్ సరోజన, జాటోత్ జ్యోతి గ్రామంలో గుడుంబా అమ్ముతున్నారని తెలుసుకొని వారి వారి గుడుంబా స్థావరాలపై దాడి చేసి 15 లిటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, 400 లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేశారు. ఎస్ఐ రాజు మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా అమ్మడం, తయారు చేయడం చట్ట రీత్యా నేరమని అన్నారు. ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదాతలు ముందుకు రావాలి

## రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం

**వరంగల్ వాయిస్ , సుబేదారి :** హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ సుబేదారిలోని రక్త కేంద్రంలో రక్త నిల్వలు పూర్తిగా తగ్గిపోయాయని, 18 సంవత్సరాలు నిండిన రక్తదాతలు స్వచ్చందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని రెడ్ క్రాస్ చైర్మన్, పాలకవర్గం కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లా, ప్రక్క జిల్లాల నుంచి తలసీమియా బాధితులు హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తలసీమియా అండ్ సికిల్ సెల్ ట్రాన్స్ ఫ్యూషన్ సెంటర్ కు వచ్చి రక్తం ట్రాన్స్ ఫ్యూషన్ చేసుకుంటారు. తలసీమియా బాధితులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సిందే లేకపోతే వారి ప్రాణానికి ముప్పుస్తుందన్నారు. వేసవికాలం దృష్ట్యా రక్త కేంద్రంలో రక్తం నిల్వలు తగ్గిపోయి రక్తం కొరత ఏర్పడి తలసీమియా బాధితులకు రక్తం ఎక్కించడానికి ఇబ్బంది గురవుతుందని తెలిపారు. ప్రస్తుతం కళాశాలలో పరీక్షల సమయం వల్ల రక్తదాన శిబిరాలు నిర్వహించడం కష్టతరం అవుతుందన్నారు. కాబట్టి, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న స్వచ్చంద సంస్థలు, యూత్ అసోసియేషన్లు, ఉద్యోగ సంఘాలు, యువత ముందుకు వచ్చి రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తం కొరత లేకుండా చూసి తలసీమియా బాధితులను ఆదుకోవాలని కోరారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**వరంగల్ వాయిస్, మడికొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మడికొండ 46, 64 డివిజన్ల లోని వడ్డెర కమ్యూనిటీ సొసైటీ మాజీ చైర్మన్ పల్లపు రాజేందర్, డైరెక్టర్ వల్లపు బాలరాజ్, పల్లపు మహేష్, సమ్మయ్య, మల్లేష్, రామచంద్రం, రాజేష్ లు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు అర్జున్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే నాగరాజు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 64 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ బైరి లింగమూర్తి, డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, వేణుగోపాల స్వామి కమిటీ చైర్మన్ కళ్లెపు నరేష్, గడుసు రాజు, రాపోలు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూ మాతను రక్షించుకుందాం




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** సమస్త జీవరాశికి అంతటికి ప్రాణ భిక్ష, మనకు నిలువ నీడనిచ్చే ప్రకృతి మాతను రక్షించు కోవాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, కాలుష్యాలను ఇలాగే సృష్టిస్తూ పోతే భూమి ఒక మండే కుంపటి అవుతుందని, అదే జరిగితే మనమందరం మాడిపోతామని డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు డాక్టర్ రామచంద్రనాయక్, డాక్టర్ మురళి నాయక్ హెచ్చరించారు. ఏప్రిల్ 22 ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్లోబల్ వార్మింగ్ పై చేపట్టనున్న కార్యక్రమాల సంబంధిత పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. 5వేల సంవత్సరాల కిందట సహారా ఎడారిలోని గుహాలి అనే ప్రాంతంలోని పెయింటింగ్స్ లో లభ్యమైన సమాచారం మేరకు, అప్పట్లో సహారా ఎడారిలో పశుపోషణ జరిగేదని, జిరాఫీ లాంటి జంతువులు సంచరించేవని ఆధారాలు తెలుపుతున్నాయనీ, ఇప్పుడు అదే సహారా ఎడారి ప్రపంచంలోని అతిపెద్ద, అతి ఉష్ణ, అతి శుష్క ఎడారిగా మారిందని, రాను రాను ఈ భూగోళం అంతా ఎలాంటి ఎడారిగా మారబోతుందో అని తలచుకుంటేనే శరీరంలో నుంచి వణుకు పుడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ సామాజిక పర్యావరణవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న గ్లోబల్ వార్మింగ్ సమస్య పైకి అందరి దృష్టిని సారించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ధరిత్రీ దినోత్సవంగా జరుపుతారని తెలిపారు. ఈ సంవత్సరం ఇచ్చిన పిలుపు ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్స్ థీమ్ గా తీసుకున్నారని, ప్రపంచవ్యాప్తంగా పెట్రేగిపోతున్న ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించవలసిన సమయం ఆసన్నమైందన్నారు. లేకుంటే మనం కూర్చున్న చెట్టు కొమ్మను మనమే తెగ నరుక్కున్న చందంగా మన పరిస్థితి దాపురుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్లోబల్ వార్మింగ్ పై ముద్రించిన కరపత్రాలను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ మెంబర్ బానోత్ నెహ్రూ నాయక్, కురవి, డోర్నకల్, తొర్రూర్, మరిపెడకు చెందిన నాయకులు వరుసగా అంబటి వీరభద్రం, గునిగంటి కమలాకర్, పెదగాని సోమయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్చకుడి ఆత్మహత్య



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఎస్ఆర్ నగర్ లో నివాసం ఉంటున్న మార్త ఓం ప్రకాష్ (38) శుక్రవారం తెల్లవారుజామున ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొన్ని సంవత్సరాల క్రితం కాశిబుగ్గ శివాలయంలో అర్చకుడిగా సేవలందించాడు. గత మూడు సంవత్సరాల నుంచి మొగిలిచర్ల గ్రామం శివాలయంలో అర్చకుడిగా సేవలందిస్తున్నాడు. ఈ విషయం తెలియగానే ఎస్ ఆర్ నగర్, కాశిబుగ్గ ప్రాంతాల్లో విషాదం చోటుచేసుకుంది. అందరితో మంచిగా ఉండే వ్యక్తి ఇలా చేసుకోవడం చాలా బాధాకరమని భక్తులు ఎస్ ఆర్ నగర్ ప్రజలు కంటతడి పెట్టారు.

# ఎన్నికల పరిశీలకుడు దిలీబన్ పూజలు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని పెద్ద కోడెపాక గ్రామంలో ఉన్నటువంటి పురాతన శివాలయం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని ఎలక్షన్ అబ్జర్వర్ దిలీబన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారకి అభిషేకం చేయించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట తహసీల్దార్ సుభాషిని, పరకాల తహసీల్దార్ వెంకట భాస్కర్, ఎమ్మార్వై శరత్ కుమార్, రాకేష్, జాగృతి యువ నేత అమ్మ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కడియంది నీతిలేని చరిత్ర

## బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కడియం శ్రీహరిది నీతిలేని చరిత్ర అని హంటర్ రోడ్డులోని బీజేపీ పార్లమెంటరీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. అధికారం, పదవి ఎక్కడ ఉంటే అక్కడ కడియం శ్రీహరి ఉంటాడు. రాజకీయ జన్మ ఇచ్చిన ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచి పదవి నిలబెట్టుకున్నాడని ఆరోపించారు. పదేండ్లు మంత్రి పదవి ఇచ్చిన టీడీపీ అధినేతను బ్లాక్ మెయిల్ చేసి పైసలు తెచ్చుకుని పదవి కోసం బీఆర్ఎస్ లో చేరారన్నారు. బీఆర్ఎస్ అధికారం పోగానే మళ్లీ పదవి, పైసల కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యకుండా కాంగ్రెస్ లో చేరిండని మండిపడ్డారు. కడియం శ్రీహరి మాటల్లోనే నీతి ఉంటది. చేతల్లో అంతా గబ్బు, గలీజు పనులేనని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టికెట్ ఇస్తే ఆయనకు వెన్నుపోటు పొడిచాడన్నారు. బీఆర్ఎస్ లో ఎన్నికల ఖర్చు పేరిట పైసలు తెచ్చుకుని రాత్రికి రాత్రి కాంగ్రెస్ లో చేరిండన్నారు. కడియం శ్రీహరి పైసలు కోసం చెయ్యని అవినీతి లేదన్నారు పదవి కోసం చెయ్యని కక్కుర్తి పని లేదన్నారు. కడియం శ్రీహరి నీ మాటలు, వేషాలు, ఆరోపణలు చూసి ఊసరవెల్లులే సిగ్గుపడుతున్నాయని మండిపడ్డారు. మాదిగ జాతికి అడుగడుగునా అన్యాయం చేస్తున్నావని, మాదిగ జాతి మొత్తం పార్టీలకతీతంగా నిన్ను ప్రశ్నిస్తుంటే.. దానికి సమాధానం చెప్పుకోలేని నీవు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నావని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల బీజేపీ అధ్యక్షులు రావు పద్మ, గంటా రవి కుమార్, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, పార్లమెంటరీ ప్రబారి మురళిధర్, వరంగల్ తూర్పు బీజేపీ ఇంచార్జ్ ప్రదీప్ రావు, పార్లమెంటరీ కన్వీనర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేల పునరుత్పాదక పద్ధతులపై అవగాహన



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ప్రజ్వల్ ఎఫ్ పీసీఎల్ ఆధ్వర్యంలో ప్రజ్వల్ ప్రతినిధి ఎస్కే గౌస్, బీసీఐ రైతులకు భూసార అభివృద్ధి గురించి, నేల పునరుత్పాదక వ్యవసాయ పద్ధతుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. రైతులందరూ వ్యవసాయ భూముల్లో నిరంతరం పోషకాలను అందించాలన్నారు. సేంద్రియ ఖర్బనం తక్కువగా ఉండడం మూలాన దిగుబడులు సరిగా రాక ఎరువుల ఖర్చులు, పెట్టుబడి ఖర్చులు పెరిగి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని వివరించారు. విష రసాయన ఎరువులు, పురుగు మందులను అత్యధికంగా వాడటం మూలన సారవంతమైన నేల క్షీణించి చౌడు నేలలుగా మారుతున్నాయని, వ్యవసాయ భూముల్లో తిరిగి పునర్జీవం వచ్చి తిరిగి సారవంతమైన భూములుగా మారుటకు గాను, రైతులు పచ్చి రొట్టె ఎరువులు కంపోస్టు, సేంద్రియ ఎరువులు, పప్పు జాతి పంటలు, అంతర పంటలు, చెరువు మట్టి, పశువుల పెంట, పశువుల మందులు, కోడి ఎరువు, పంట పొలాల్లో వేసుకొని నెలలో సేంద్రియ కర్భణాన్నిపెంచుకోని నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వివరించారు. ప్రజ్వల్ సంస్థ వారు అందిస్తున్న సిటీ కంపోస్టును రైతులు వినియోగించుకోవాలని కోరారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని, వాటి ఆధారంగా ఎరువులను వేసుకోవాలని, తద్వారా వృధా ఖర్చులను తగ్గించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బోనెపల్లి రాజిరెడ్డి, వైద్యుల సమ్మిరెడ్డి, సంజీవరెడ్డి, పింగిలి రాజిరెడ్డి, ఎలమంచి ఆదిరెడ్డి, లోకల్ బోయిన కుమారస్వామి, చిలువేరు మల్లేశం, ప్రజ్వల్ సంస్థ క్షేత్ర సిబ్బంది తరాల తిరుపతి, పోతు సునీల్, పల్నాటి రాంబాబు, పోరండ్ల భానుమతి, బైకని ప్రశాంత్, మోటే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

## డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హసన్‌పర్తి మండలంలోని వంగపహాడ్, కాజీపేట మండలం మడికొండలోని పెండ్లి వాగు ప్రభుత్వ భూములను కబ్జా చేసిన భూ భకాసురులపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు డీబీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హసన్ పర్తి మండలంలోని వంగపహాడ్ గ్రామ రెవెన్యూ శివారులోని సర్వేనెంబర్ 516లో సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా భూమి పక్కనే ఉన్న రియల్టర్ తన పట్టా భూమిని సాకుగా చూపెట్టి ఓనర్ షిప్ సర్టిఫికెట్ తో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి 200 గజాల ప్లాట్లుగా విభజించి ఒక్కో ప్లాట్ ను రూ.12 లక్షలకు విక్రయించారని, ఈ విషయం దినపత్రికలలో కూడా ప్రచురితమైందని గుర్తు చేశారు. అదే విధంగా కాజీపేట మండలంలోని మడికొండ పెండ్లి వాగు ద్వారా సోమిడి చెరువుకు వెళ్లే వరద కాలువను కొందరు వ్యక్తులు సుమారు మూడు కిలోమీటర్ల మేరకు ఇరువైపులా అక్రమంగా కబ్జా చేసి సొమ్ము దండుకుంటున్నారని ఈ విషయం పత్రికలలో కూడా ప్రచురితమైనప్పటికీ నీటిపారుదల రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా రెవెన్యూ, నీటిపారుదల, మున్సిపల్ శాఖల అధికారులు అన్యాక్రాంతమైన భూములను గుర్తించి సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా నాయకులు మంద నవీన్, పోలేపాక మల్లేశం, వేల్పుగొండ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# మోడీని మరోసారి ప్రధాని చేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా, తూర్పు నియోజకవర్గంలోని 34వ డివిజన్ జోనల్ ఇంచార్జి మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో 34వ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులను ప్రత్యేకంగా కలుస్తూ వారిని మోడీని మరోసారి గెలిపించాలని కోరాలని, అదేవిధంగా కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారంలో ఉదయం, సాయంత్రం చురుగ్గా పాల్గొని మోడీ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. వరంగల్ పార్లమెంటులో బీజేపీ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమైందని తెలిపారు. కాంగ్రెస్, బాఆర్ఎస్ పార్టీలు రెండో స్థానం కోసమే పోటీ పడుతున్నాయి. కాబట్టి, బీజేపీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి 6 గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ చేసిన మోసాలను, గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన పాపాలను ప్రజలకు వివరిస్తూ, ఇదే క్రమంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన విధానాన్ని, నరేంద్రమోదీ నాయకత్వ తీరును వివిధ వర్గాల ప్రజలకు వివరించి, బీజేపీ మెజారిటీని మరింత పెంచే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరాను. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు, కో-ఆర్డినేటర్స్, కమిటీ సభ్యులు, శక్తికేంద్ర ఇంఛార్జిలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 28న 'సమూహ' రాష్ట్ర స్థాయి తొలి సదస్సు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదరాబాద్‌లో 2023 ఆగస్టు 12న ఏర్పడిన 'సమూహ'సెక్యులర్ రైటర్స్ ఫోరం తొలి రాష్ట్ర స్థాయి సదస్సు వరంగల్ లో 2024 ఏప్రిల్ 28 న జరుగుతున్నది. కులమత భేదాలకు అతీతంగా ప్రజల మధ్య ఉండే సహజ మానవీయ సహజీవన సంస్కృతిని ఒక ప్రజాస్వామిక విలువగా అభివృద్ధి చేయటానికి రాజ్యాంగ బద్ధంగా లభించిన హామీ తీవ్రంగా భంగపడుతున్న కాలం ఇది. కులమత జాతి భేదాలు కార్పొరేట్ రాజకీయ ప్రయోజనాలకు సాధనాలై విద్వేష విషాదానికి కారణం అవుతున్న సందర్భంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు లౌకిక విలువలను సమాజంలో పునఃప్రతిష్టించటం, ప్రచారం చేయటం రచయితల కర్తవ్యం. అది నిర్వహించవలసిన పద్ధతిని, విధానాన్ని స్పష్టపరచుకొనటం కోసం సమూహ 'లౌకిక విలువలు – సాహిత్యం'అనే రాష్ట్ర స్థాయి సదస్సును ఏప్రిల్ 28న కాకతీయ విశ్వవిద్యాలయం సెనేట్ హాల్ లో నిర్వహించ తలపెట్టింది. అందుకు సంబంధించిన కార్యక్రమ వివరాలతో కూడిన కరపత్రాన్ని వరంగల్ సీనియర్ కవులు, రచయితలు, ఆహ్వానసంఘం సభ్యులు అయిన లోచన్, అంపశయ్య నవీన్, విద్యార్థి, గంటా రామిరెడ్డి ఆవిష్కరించారు. మతం రాజకీయం అవుతూ సమాజంలో వివక్షకు, అసహనానికి, హింసకు కారణం అవుతుంటే రచయితలు మౌనంగా ఉండటం సరికాదని లోచన్ అన్నారు. ఉమ్మడి స్వరమై మాట్లాడటానికి సమూహ అవసరమైన వేదిక అని నవీన్ అభిప్రాయపడ్డారు. లౌకిక భావనలగురించి రచయితలు సరైన అవగాహన కల్పించుకొనటానికి ఈ సదస్సు ఉపయోగపడుతుందని విద్యార్థి భావించారు. చైతన్యవంతమైన వరంగల్ చరిత్రకు దీనిని కొనసాగింపుగా చూడాలని రామిరెడ్డి పేర్కొన్నారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించిన సమూహ కన్వీనర్ కాత్యాయనీ విద్మహే సాహిత్యం ప్రజా జీవితంలోని లౌకిక విలువలను ఎలా ప్రతిఫలిస్తున్నదో, వాటికీ అవాంతరం కలిగినప్పుడు ప్రజా ప్రతిస్పందన ఏ రూపాలలో ఉందో తెలుసుకొనటం వర్తమానంలో మనకు ఎరుక, హెచ్చరిక అవుతుందని , ఈ సదస్సు ప్రయోజనం అదేనని చెప్పారు. మెట్టు రవీందర్ ఫాసిజం ఆందోళనకర విషయమే అయినా సాహిత్యం ఆ భీభత్సాన్ని వర్ణించటంతో సంతృప్తి పడరాదని, ఫాసిజాన్ని ఓడించగలం అన్న భరోసా ఇచ్చే రచనలు చేయటం అవసరమన్నారు. ఆ దిశగా ఒక ప్యానల్ డిబేట్ ను కూడా ఈ సదస్సులో భాగంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యవర్గ సభ్యుడు అమృత్ రాజు యువరచయితలు రచనకు అవసరమైన సరైన అవగాహన ఏర్పరచుకొనటానికి ప్యానల్ డిబేట్ ఉపయోగ పడుతుందన్నారు. అనిశెట్టి రజిత, బిల్లా మహేందర్, కోడం కుమార స్వామి , సంపత్ రెడ్డి, బాసిత్ , చందు, పొట్లపల్లి శ్రీనివాసరావు, బండారు సుజాత, శ్యామల, అమృతరాజు, శంకరనారాయణ, గంటారాంరెడ్డి, మెకిరి దామోదర్ , తంగెళ్ళ సుదర్శన్ , లింగారెడ్డి,ఏ. గోవిందరావు, రాంపేట రంజిత్ ,శ్రీనివాసరెడ్డి, గన్ రెడ్డి ఆదిరెడ్డి, రామాచంద్రమౌళి, కార్తీక రాజు, విలాసిని పాల్గొన్నారు.

# వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు పుష్పగుచ్ఛం అందజేత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులను హనుమకొండ జిల్లా శాయంపేట నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నికైన సందర్భంగా అధ్యక్షుడు కాళేశ్వరం నర్సయ్య, కార్యదర్శి రంగు శ్రీధర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు వేముల నాగరాజు, బొల్లారం ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్యలను నూతన శాయంపేట ప్రెస్ క్లబ్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ఉపాధ్యక్షుడు బొడిగె శ్రీను, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షులు గన్ను సంతోష్ కుమార్, శాయంపేట ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కొమ్ముల సతీష్ కుమార్, బలిజె వేణురావు పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈనెల 24న కాజీపేట మండలం మడికొండ ఈనాడు కార్యాలయం ఎదురుగా నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ భారీ బహిరంగ సభా స్థలాన్ని పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరువనున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లపై చర్చించారు. సభ ఏర్పాట్లలో ఎక్కడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా, సభకు వచ్చే ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చూడాలని నేతలకు సూచించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు భారీగా తరలివచ్చి భహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యయ రికార్డులను పటిష్టంగా నిర్వహించాలి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్నికలకు సంబంధించిన ఖర్చుల రికార్డులను పటిష్టంగా నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ. ధీలీబన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వ్యయ పరిశీలకులు ధీలీబన్ హనుమకొండ కూడా కాంప్లెక్స్ లోని జిల్లా సహకార కార్యాలయంలో ఏర్పాటుచేసిన వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కార్యాలయాన్ని సందర్శించి నిర్వహిస్తున్న వ్యయ రికార్డ్ లను ఆయన పరిశీలించారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసంబ్లీ సెగ్మెంట్లలో సహాయ వ్యయ పరిశీలన అధికారులతో సమన్వయం చేసుకొని ఆర్ఓ స్థాయిలో ప్రతిరోజు వ్యయ నివేదికలను క్రోడీకరించుకోవాలని అన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఆర్డీఓ( ఏఆర్ఓ,) పరకాల ఆర్డీఓ( ఏ ఆర్ ఓ,) కార్యాలయాలను వ్యయ పరిశీలకులు సందర్శించి ఎన్నికల వ్యయ నమోదు తీరును పరిశీలించారు. అఈ కార్యక్రమంలో జిల్లా వ్యయ నోడల్ అధికారి రామిరెడ్డి, సహాయ నోడల్ అధికారి సంజీవ రెడ్డి, వరంగల్ పశ్చిమ, పరకాల ఏఆర్ ఓలు వెంకటేష్, నారాయణ, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఏఈ ఓ లు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలు, సమావేశాలు ద్వారా నిర్వహించిన పార్టీ, ప్రచార ఖర్చులు నిర్ణయించిన ధరల ప్రకారం నమోదు చేయాలని అన్నారు. పోటీ చేయు అభ్యర్థులు తమ ప్రచార వ్యయ ఖర్చుల వ్యయ అకౌంట్ లు, రిజిష్టర్ లు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నామినేషన్ వేసిన తర్వాత ఎన్నికల సందర్భంగా, ఎన్నికల అనంతరం పరిశీలన చేయనున్నారని, పరిశీలనకు మధ్య మూడు రోజుల వ్యవధి ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం 104 పరకాల అసంబ్లీ సెగ్మెంట్ లోని కటాక్షపూర్ ను ఆకస్మికంగా సందర్శించి స్టాటిక్ సర్వేలేన్స్ టీం నిర్వహణను పరిశీలించి నిఘా బృందాలు సమర్థంగా నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కగా పాటించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మద్యం ఇతర వస్తువుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా పరిధిలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, నారాయణగిరిలోని ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు వేలేరు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పలు వివరాలను అధికారులను, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద స్థానిక రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రోజు ఎంతెంత ధాన్యం వస్తుందనే వివరాలతో పాటు తేమ శాతం, గన్నీ సంచులు, తూకాలు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాల నమోదు, ఏర్పాట్ల వివరాలను కలెక్టర్ అధికారులను, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏవైనా ఇబ్బందులు తలెత్తితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధశుక్ల, డిఆర్డిఓ నాగ పద్మజ, డీఎస్ఓ వసంత లక్ష్మి, ఇతర అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలి

## 52 మంది మరణాలను బట్టబయలు చేయాలి

## ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ ఓపీడీఆర్ డిమాండ్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భద్రతా బలగాలు విడుదల చేసిన 'ఎన్‌కౌంటర్' వార్తలలో నిజనిర్ధారణ చేసిన దశాబ్దాల అనుభవం నుంచి ఛత్తీస్ గఢ్‌లోని కాంకేర్‌లో ఏప్రిల్ 16న ప్రభుత్వ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్ లో 29 మంది మావోయిస్టులు, సాధారణ పౌరులు మరణించినట్లు ఓపీడీఆర్ అనుమానిస్తుందని ఓపీడీఆర్ జాతీయ అధ్యక్షుడు సి.భాస్కర్ రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ బుజన్ అన్నారు. అది భద్రతా దళాల ఏకపక్ష దాడిగా భావిస్తూ దానిని ఓపీడీఆర్ నిర్ద్వంద్వంగా ఖండిస్తోంది. భద్రతా బలగాలకు పెద్దగా ప్రాణనష్టం జరగలేదనే వాస్తవాన్ని సూచించే "ఎన్‌కౌంటర్" వివరాలు, మావోయిస్టు తీవ్రవాదులు, సాధారణ పౌరులపై భద్రతా బలగాలు ఏక పక్షంగా బలప్రయోగం చేశాయని స్పష్టంగా సూచిస్తున్నాయి. ఇది ఖచ్చితంగా, మావోయిస్టు కేడర్ "తగ్గి పోతోం దని, వారి ప్రాబల్యమూ తగ్గి పోతోందని" ప్రభుత్వ అధికారుల వాదన అలాంటప్పుడు ఎందుకీ మారణకాండ అనే ప్రశ్న తలెత్తుతుందన్నారు. అలాంటప్పుడు ఇది కేవలం రాబోయే లోక్‌సభ ఎన్నికల ఎగ్జిజెన్సీలో భాగమే తప్ప మరొకటి కాదని స్పష్టంగా అర్థమవుతోంది. కాకపోతే, బీజేపీ పాలనలో పేర్కొన్నట్లు "చనిపోతున్న" శక్తిపై ఇంత ఘోరమైన హింసకు మరో బలమైన కారణం లేదన్నారు. అసలు విషయమేంటంటే, కొన్ని నెలల క్రితం ఛత్తీస్ గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ ఎన్‌కౌంటర్ హత్యలు పెరిగిపోతున్నా యి. ఈ సంఘటనకు ముందు, ఏప్రిల్ 2న బీజాపూర్‌లో అమాయక గ్రామస్తులతో సహా 13 మంది మరణించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం, తాజా హత్యల్లో మావోయిస్టు కార్యకర్తలతో పాటు సామాన్య ఆదివాసీ పౌరులు, చిన్నారులు కూడా చనిపోయారు. వాటి ప్రధాన సమస్యల నుంచి దృష్టిని మళ్లించేటప్పుడు ప్రజలను దిక్కు తోచని విధంగా రాజ్యం ఉపయోగించే భయాందోళనలు, ఫాసిస్ట్ వ్యూహం పట్ల జాగ్రత్త వహించాలని దేశ ప్రజలకు ఓపీడీఆర్ విజ్ఞప్తి చేస్తోంది. అయితే ఇవి నిజమైన ఎన్‌కౌంటర్లు అని రాష్ట్రంలో, కేంద్రంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం విశ్వసిస్తుంటే, ఈ రెండు ఎన్‌కౌంటర్‌లపై తక్షణమే సమయానుకూలమైన ఉన్నత స్థాయి జ్యుడీషియల్ కమిషన్‌ను నియమించాలని మోడీ ప్రభుత్వాన్ని ఓపీడీఆర్ డిమాండ్ చేస్తోంది.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీభరాణి -అనిల్ కుమార్, వరంగల్ మండల పార్టీ అధ్యక్షుడు జన్ను సుధాకర్, మడికొండ 64వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్ల మోహన్, వరంగల్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ పోలేపాక అశోక్ ఆధ్వర్యంలో 65వ డివిజన్లకు చెందిన సుమారు 100 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హనుమకొండలోని సుబేదారిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తన క్యాంప్ కార్యాలయంలో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 3వ, 64వ, 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభినవ్ గోమఠం.. మైడియర్ దొంగ



ఈ నగరానికి ఏమైంది ఫేమ్ అభినవ్ గోమటం హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ మై డియర్ దొంగ  సర్వజ్ఞ కుమార్ డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఆహా ఓటీటీలో రిలీజ్ కాబోతోంది.రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ గా రాబోతున్న మై డియర్ దొంగలో అభినవ్ గోమటంకి జోడీగా శాలిని కొండెపూడి  హీరోయిన్‌గా నటించింది.ఈ మూవీ రేపటి నుంచి స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్.ఇంట్లోకి వచ్చిన దొంగ దొంగతనం చేస్తూ ఓ అమ్మాయికి దొరికితే వాడి కష్టాలు చెప్పి ఆ అమ్మాయికి ఫ్రెండ్?గా ఎలా మారాడు? ఆ తర్వాత ఏం జరిగింది అనేది సరికొత్త కాన్సెప్ట్?తో..ఫన్నీగా ఉండబోతున్నట్టు చూపించారు.మై డియర్ దొంగ సినిమా మొత్తం అభినవ్ కామెడితో కడుపుబ్బా నవ్వించబోతున్నాడని ట్రైలర్ ను చూస్తే అర్థమవుతోంది.అమ్మ బాబోయ్..దొంగోడు!మీ నవ్వులు దోచేందుకు 'ట్రైలర్' తో వచ్చాడు అనే ట్యాగ్‌తో రిలీజ్ చేసిన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఇప్పటివరకు ప్రేక్షకులు అడవి దొంగ విన్నారు.టక్కరి దొంగ విన్నారు.జేబు దొంగ విన్నారు.కానీ మై డియర్ దొంగ ఎవరో తెలియాలంటే..రేపు ఆహా ఓటీటీలో రిలీజ్ అవుతోన్న..మై డియర్ దొంగ సినిమా చూడాల్సిందే అంటూ ట్యాగ్ ఇచ్చారు. దీంతో ప్రేక్షకులు అభినవ్ గోమటం చేసే సరదా సన్నివేశాలు ఎలా ఉండబోతున్నాయో అని ఆసక్తిగా ఉన్నారు.అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ ప్రజెంటర్‌గా వ్యవహరిస్తోన్న ఈ సినిమాను మహేశ్వర్ రెడ్డి నిర్మించాడు.అజయ్ అరసాడా మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రాన్ని..డైరెక్ట్‌గా ఆహా ఒరిజినల్ మై డియర్ దొంగను రూపొందించినట్లు సమాచారం.

# కొడుకు పుట్టాక మార్పు వచ్చింది



తండ్రి అయిన తర్వాత తనలో ఎంతో మార్పు వచ్చిందని హీరో నిఖిల్ అన్నారు. వరుస చిత్రాలతో బిజీగా ఉన్నా.. ఇంట్లో వాళ్లతో సమయం గడపడానికే ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తన కుమారుడి కోసం కొన్ని అలవాట్లను మార్చుకున్నట్లు తెలిపారు. 'మా అబ్బాయి పేరు ధీర సిద్దార్థ్. వాడు పుట్టిన దగ్గర నుంచి తన కోసమే సమయాన్ని కేటాయిస్తున్నాను. ఎంతో త్వరగా పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. పిల్లాడి బాధ్యతను పంచుకోవడానికి నావంతు ప్రయత్నం చేస్తున్నాను. వారానికి ఒక్కసారైనా పార్టీకి వెళ్లడం నాకు అలవాటు. ఇప్పుడు పూర్తిగా వెళ్లడం మానేశాను. తల్లిదండ్రులుగా మారిన తర్వాత కొన్ని అలవాట్లను వదులుకోవాల్సి వస్తుంది. పిల్లల్ని మంచి వాతావరణంలో పెంచాలంటే కొన్నిటికి దూరం కావాలి. ఇప్పుడు నేను అన్నిరకాలుగా ఆనందంగా ఉన్నాను. నా జీవితం ఇలా ఉంటుందని 15 ఏళ్ల క్రితమే ఎవరైనా చెబితే ఇన్ని సంవత్సరాలు ఇంత ఒత్తిడికి గురయ్యేవాడిని కాదు' అని చెప్పారు.  ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు'లో నటిస్తున్నారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. సంయుక్తా మేనన్ కథానాయిక. నభానటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నిఖిల్ ఓ యోధుడిగా కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం తను ఇప్పటికే మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. దీని తర్వాత 'కార్తికేయ3'లో నటించేందుకు సిద్ధమవుతున్నారు.







# చిత్రీకరణలో ఆలస్యం

అగ్ర నటుడు ప్రభాస్ చాలా సినిమాలతో చాలా బిజీగా వున్నారు. 'ది రాజా సాబ్' సినిమా చిత్రీకరణ ఎప్పుడో మొదలైంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. అయితే ఇప్పుడు ఈ సినిమా చిత్రీకరణ చాలా నత్త నడకగా సాగుతోందని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. ఎందుకంటే సంజయ్ దత్ ఒకరోజు చిత్రీకరణలో పాల్గొంటే ఇంకో రోజు తనకి వొంట్లో బాగోలేదని చిత్రీకరణకు రావటం లేదని తెలుస్తోంది. సంజయ్ దత్‌కి అత్యధిక పారితోషికంతో పాటు, అతను హైదాబారాబాదు నుండి ముంబై, మళ్ళీ తిరుగు ప్రయాణానికి ప్రత్యేక విమానం అతని కోసమని తీసుకున్నారని, దీనివల్ల కూడా ఈ సినిమా బ్జడెట్ ఎక్కువయిందని పరిశ్రమలో ఊహాగానాలు నడుస్తున్నాయి. దర్శకుడు మారుతి కూడా సంజయ్ దత్ ఎప్పుడు చిత్రీకరణకు వస్తారా అని ఎదురుచూడటంతోటే సరిపోతోందని అనుకుంటున్నారు. ఇలా అయితే ఈ సినిమా చిత్రీకరణ ఎప్పుడు పూర్తవుతుందో కూడా నిర్వాహకులు అర్థం కాకుండా పోతోందని అంటున్నారు. ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహన్, రిద్ధి కుమార్ లు కథానాయకులుగా నటిస్తున్నట్టుగా తెలుస్తోంది.



# ఆది చిత్రం.. కృష్ణ ఫ్రమ్ బృందావనం

టాలీవుడ్ యువకథానాయకుడు ఆది సాయికుమార్ కొత్త చిత్రం మొదలుపెట్టాడు. తనకు చుట్టాలబ్బాయి  వంటి మంచి హిట్ సినిమాను అందించిన దర్శకుడు వీరభద్రమ్ చౌదరితో మరో సినిమా చేయబోతున్నాడు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. దిగంగనా సూర్యవంశీ కథనాయికగా నటిస్తుంది. లక్ష్మీ ప్రసన్న ప్రొడక్షన్స్ బ్యానర్ మీదా తూము నరసింహా, జామి శ్రీనివాసరావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రానికి 'కృష్ణ ఫ్రమ్ బృందావనం' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. గురువారం పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది ఈ ప్రాజెక్ట్. ఇక ఈ వేడుకకు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి, విలక్షణ నటుడు, డైలాగ్ కింగ్ సాయి కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సినిమా మంచి విజయం సాధించాలని కోరుకున్నారు. మురళీధర్ గౌడ్, 30 ఇయర్స్ పృధ్వీ, రఘు బాబు, అవినాష్, రచ్చ రవి, అశ్విని, శ్రీ దేవి, అలేఖ్య, స్నేహ, పద్మ, గిరిధర్, గోవర్ధన్, మాస్టర్ రిత్విక్, వెంకట్ నారాయణ, గురు రాజ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తుండగా.. రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఇక ఈ సినిమాకు అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నాడు.

# ఓటింగ్ శాతం పెరగాలి

## అందుకు ప్రత్యేక చర్యలు

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య







**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును ఉపయోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. వరంగల్ పట్టణంలో ఓటింగ్ శాతం పెంచేందుకు జిల్లా పాలన యంత్రాంగం చేపడుతున్న చర్యల్లో భాగంగా వరంగల్ కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ను శుక్రవారం ఆమె ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డీఆర్ ఓ శ్రీనివాస్ లతో కలిసి సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2018 లోకసభ, 2019, 2023 శాసనసభ ఎన్నికల్లో వరంగల్ నగరంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అయిందన్నారు. ఓటింగ్ శాతాన్ని పట్టణంలో పెంచేందుకు వినూత్న కార్యక్రమాల ద్వారా కళాజాత, 5 కే రన్, ముగ్గుల పోటీలు, ముఖ్యంగా క్యాంపస్ అంబాసిడర్లను కళాశాలలో నియమించి యువ ఓటర్లు అధికంగా ఓటు వేసేలా చర్యలు చేపట్టామన్నారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా జిల్లా కలెక్టరేట్ తో పాటు పబ్లిక్ గార్డెన్స్ వద్ద, వరంగల్ రైల్వే, బస్ స్టేషన్ వద్ద సెల్ఫీ పాయింట్లు ఏర్పాట్లు చేసి యువకులను ఆకర్షించి ఓటు నమోదు శాతం పెంచుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, డీసీఓ సంజీవ రెడ్డి, ఏఓ శ్రీకాంత్, కాలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వ నారాయణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

## వరంగల్ లోక్ సభకు మూడు, మహబూబాబాద్‌లో ఐదు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియయలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ముగ్గురు అభ్యర్థులు నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయని 15 వరంగల్ ఎస్సి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఏఆర్ నేనా ప్రేమ్ రెడ్డి రిపిక మన తెలంగాణ రాష్ట్ర సమైక్య పార్టీ అభ్యర్థిగా ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మరో స్వతంత్ర అభ్యర్థిగా పేరంబుదూరి కృష్ణసాగర్, బీఎస్ పీ అభ్యర్థిగా పంజా కల్పన నామినేషన్ వేశారు. దీంతో వరంగల్ లోక్ సభకు ఆరుగురు అభ్యర్థులు ఏడు నామినేషన్ లు దాఖలు చేశారు.

### మహబూబాబాద్‌లో..

వరంగల్ వాయిస్, మహబూబాబాద్ : మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి నామినేషన్ దాఖలు పర్వం కొనసాగుతోంది. రెండో రోజు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ రెండు సెట్లలో నామినేషన్లు వేశారు. ములుగు నియోజకవర్గం, మదనపల్లి గ్రామానికి చెందిన పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యే, డాక్టర్ బానోత్ మురళి నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, వెన్నం శ్రీకాంత్ రెడ్డి లతో కలసి వచ్చి నామినేషన్లు సమర్పించారు. పినపాక నియోజకవర్గం మణుగూరుకు చెందిన పాల్వంచ దుర్గ స్వతంత్ర అభ్యర్థిగా, ఆధార్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలం ముదిగొండ గ్రామానికి జాటోత్ రఘు నాయక్, నర్సంపేట నియోజకవర్గం ఇటుకాలపల్లి గ్రామం ఏనుగుల తండాకు చెందిన బోడ అనిల్ నాయక్ స్వతంత్ర అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ కు నామినేషన్ పత్రాలను అందజేశారు. కాగా ఈ రోజు మొత్తంగా నాలుగు నామినేషన్లు దాఖలు కాగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి రెండు రోజులకు గాను ఐదు నామినేషన్లకు గాను ఆరు సెట్ల పత్రాలు దాఖలు అయ్యాయి. ఈ నామినేషన్ ప్రక్రియలో అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, శ్రీజ, ఎం.డేవిడ్, ఆర్డీఓలు అలివేలు, నరసింహరావు, తహసీల్దార్లు భగవాన్ రెడ్డి, దామోదర్, శ్వేత, సునీల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.








# నిజాయితీపరులకు ఓటు వేద్దాం

## హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు వచ్చే నెల మే 13న జరుగబోయే లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు జిల్లాల్లో వివిధ రూపాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం అదాలత్ జంక్షన్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ వారు కోరుకునే సుస్థిరమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్నీ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సమర్ధత, పారదర్శకత, బాధ్యతాయుతంగా, జవాబుదారీతనం కలిగిన నాయకున్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. అయితే ఓటరు మాత్రం నాయకులిచ్చే కానుకలు, డబ్బులకు లొంగకుండా తల్లి లాంటి ఓటును అమ్ముకొని మోసపోవద్దన్నారు. తాత్కాలిక అవసరాలకు లొంగిపోయి ఓటు వేస్తే ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయే అవకాశం ఉందన్నారు.ఈ ఎన్నికల నేపథ్యంలో శారీరక దివ్యాంగులు, చూపు లేని, మరియు బధిరులకు వారి ఓటు హక్కును వినియోగించుకొనుటకు వీల్ చైర్, ర్యాంపు, సంకేత భాష, మరియు బ్రెయిలీ లిపి బ్యాలెట్ పేపర్ లాంటి సౌకర్యాలు, మరియు వయో వృద్ధులకు వాలంటీర్ల సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.జిల్లా నోడల్ అధికారి, క్షేత్ర స్థాయి అధికారులు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుటకు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి సమాచారం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు పాడిన ఓటమ్మ ఓటు ఓటమ్మ ఓటు చందా మామయ్యలో, ప్రజాస్వామ్య మనుగడకు ఓటు ఆయుధం తదితర పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, రాధికా గుప్త,అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్డీవో నాగపద్మిని, జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ, అడిషనల్ డిఆర్డీవో శ్రీనివాస రావు, బిసి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామ్ రెడ్డి, పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు భాను ప్రసాద్, ఐఅండ్పీఆర్ డిఈ భూపాల్ రెడ్డి, జిల్లా స్వచ్ఛభారత్ కో ఆర్డినేటర్ పసునూరి సంపత్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, సెర్ప్, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జూన్ మూడో వారంలో ఖమ్మం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యూజే) మూడో రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నగునూరి శేఖర్, కె.విరాహత్ అలీలు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం బషీర్ బాగ్ లోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో, ఐజేయూ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఖమ్మం జిల్లా ముఖ్య నాయకులతో సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. జూన్ 13తో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ పూర్తవుతున్నందున జూన్ 18, 19 తేదీలలో మహాసభలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వారు చెప్పారు. ఈ మహాసభలకు రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుంచి దాదాపు 300మంది ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. మహాసభ నిర్వహణకు సంబంధించి త్వరలో ఆహ్వాన సంఘం ఏర్పాటు కానుందని వారు తెలిపారు. ఈ మహాసభల సందర్భాన్ని పురస్కరించుకొని మే మాసంలో ఖమ్మం జిల్లాలో సెమినార్లు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు శేఖర్, విరాహత్ అలీలు స్పష్టం చేశారు.

# దళిత ద్రోహి కడియం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దళిత ద్రోహి కడియం శ్రీహరి అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. పార్టీకి ద్రోహం చేసిన వారిని ప్రజాక్షేత్రంలో బరాబర్ ఎండగడుతామన్నారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలే ద్రోహుల గురించి మాట్లాడాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని శుక్రవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. మాజీ కుడా చైర్మన్ మర్రియాదవ రెడ్డి అధ్యక్షతన, దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ లోక్ సభ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం, 10 ఏండ్ల కేసీఆర్ పాలనను చెబుతూ లోక్ సభ ఎన్నికల్లోకి వెళ్తామన్నారు. నాడు ఎన్టీఆర్, లక్ష్మీ పార్వతి కాళ్లు మొక్కి మంత్రి పదవి తెచ్చుకున్న కడియం శ్రీహరి తర్వాత వారిద్దరికీ వెన్నుపోటు పొడిచి చంద్రబాబు పంచన చేరిండని ఆరోపించారు. ఆ తర్వాత బాబును కూడా మోసం చేసిండన్నారు. బీజేపీ అభ్యర్థి రమేష్, శ్రీహరి మధ్య గురు శిష్యుల సంబంధం కొనసాగుతోందన్నారు. ఇద్దరూ ఇద్దరే అని ఎద్దేవా చేశారు. కడియం బిడ్డకు టికెట్ ఇచ్చినా కాంగ్రెస్ పార్టీతో ప్యాకేజీ మాట్లాడుకొని ఆ పార్టీలో చేరారని దుయ్యబట్టారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ తరపున బరిలో నిలిచిన సుధీర్ కుమార్‌ను గెలిపిద్దామన్నారు. ఆయన ఇటు దళితులను, అటు పద్మశాలి, బైండ్ల జాతి ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నాడని ఆరోపించారు. దళిత ద్రోహి కడియంను భూస్థాపితం చేద్దామన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com